

బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన కడియం శ్రీహరి

## బీఆర్ఎస్‌లో యువకుల చేరిక..


ధర్మసాగర్, నవంబర్ 14: మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన యువకులు గ్రామ సర్పంచ్ మునిగాల యాకూబ్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధిని, సంక్షేమ పథకాలకు అకర్షితులై పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకూబ్, ఉప సర్పంచ్ అశోక్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ధర్మసాగర్ పీఎస్ సీపీ తనిఖీ

ధర్మసాగర్, నవంబర్ 14: ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పర్యవేక్షించారు. స్టేషన్‌లోని పలు రకాల రికార్డులను, రికార్డుల ఏర్పాటు తీరును ఆయన పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలో సమస్యాత్మకమైన గ్రామాలను గర్తించాలన్నారు. గ్రామాల్లోని పరిస్థితిని కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్, స్థానిక సీఐ శ్రీధర్ రావును అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావారణం ఉండేలా చూడాలని సూచించారు

**వేలేరులో..**

వేలేరు : మండలంలోని ఎర్రబెల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఎన్నికల పోలింగ్ బూత్ 247, 248లను, పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తనిఖీ చేశారు. సమస్యాత్మకమైన గ్రామంగా ఈ గ్రామంను గుర్తించడంతో సందర్శించినట్లు తెలిపారు. అనంతరం వేలేరు పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించారు.



వేలేరు : పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించిన సీపీ

# ‘స్టేషన్’లో గులాబీ జెండా ఎగరేయాలి

- మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలి
- ఇంటింటా అభివృద్ధి, సంక్షేమంపై వివరించాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

రఘునాథపల్లి, నవంబర్ 14 : స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరేలా కృషి చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సూచించారు. మండలంలోని నిడిగొండ శివారులోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండలస్థాయి విస్తృతస్థాయి సమావేశానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వారాల రమేశ్ యాదవ్ అధ్యక్షత వహించగా, కడియం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ నెల 15,16,17 తేదీల్లో మొక్కుబడిగా కాకుండా పెద్ద ఎత్తున ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసి, 18,19న మహిళలు ప్రతి ఇంటికి వెళ్లి బొట్టుపెట్టి కారుగుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ప్రచారం నిర్వహించే సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న రూ. 11 వందల పెన్షన్, వ్యవసాయానికి 5 గంటల విద్యుత్ ఇస్తున్న తీరును, ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. మోసపూరిత కాంగ్రెస్ ఎత్తులను చిత్తు చేయాలన్నారు.

**కేసీఆర్ సభను విజయవతం చేయాలి..**

ఈ నెల 20 స్టేషన్‌ఘన్‌పూర్ సమీపంలోని శివారెడ్డిపల్లెలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్మే అభ్యర్థి కడియం శ్రీహరి కోరారు. ప్రతి బూత్ నుంచి రెండు వందల మందికి తక్కువ కాకుండా సుమారు రూ.10 వేల మందిని రఘునాథనపల్లి మండలం నుంచి తరలించి కాంగ్రెస్ పార్టీ పారిపోయేలా చేయాలన్నారు.

**ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాల కాపాడుకుంటా..**

బీఆర్ఎస్ అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాలా కాపాడకుంటానని కడియం శ్రీహరి అన్నారు. బీఆర్ఎస్‌పై కాంగ్రెస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తూ బీఆర్ఎస్‌కు నష్టం చేయాలని చూస్తున్నారని వారి ఎత్తులను తిప్పికొట్టి స్టేషన్‌ఘన్‌పూర్‌లో లక్ష మెజార్టీతో బీఆర్ఎస్‌ను గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్ధులై సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్ యాదవ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రాంబాబు, ప్రముఖ వైద్యుడు బొల్లపల్లి కృష్ణ, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్, మాజీ ఎంపీపీ వైకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి అశోక్, యూత్ మండలాధ్యక్షుడు హరీశ్‌గౌడ్, నాయకులు బుచ్చయ్య, గొరిగె రవి, మడ్లపల్లి సునితా-రాజు, హుస్సేన్, లోనే స్రవణ్‌కుమార్, వడ్లకొండ శివప్రసాద్, మధు, యాకస్వామి, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



చిల్పూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎగురేది బీఆర్ఎస్ జెండానే..**

చిల్పూరు : స్టేషన్‌ఘన్‌పూరల్ నియోజకవర్గంలో ఎగురేది బీఆర్ఎస్ జెండానే అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పల్లగుట్ట క్రాస్‌లోని ఈఆర్ఎల్ గార్డెన్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ చాగల్ గ్రామ శివారులోని శివరెడ్డిపల్లి సమీపంలో నవంబర్ 20న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు మారెపల్లి శ్యామ్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్ రావు, మదాసి వెంకటేశ్, సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మండల రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ జనగామ యాదగిరి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పోలేపల్లి రంజిత్‌రెడ్డి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, జాతీయ చేనేత స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జెల దామోదార్, మాజీ ఎంపీపీ పాగాల సుధాకర్‌రెడ్డి, నియోజవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రంగు రమేశ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్లు ఇల్లందుల సుదర్శన్, బీఆర్ఎస్ మండల నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, పొన్నం శ్రీనివాస్, ఎండీ షకీల్, తాళ్లపల్లి రాజ్‌కుమార్, గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

**ప్రచారంలో పాల్గొన్న కడియం ఫౌండేషన్ చైర్మన్ కావ్య, ప్రజా ప్రతినిధులు**



జఫర్‌గఢ్ : బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న కడియం కావ్య

జఫర్‌గఢ్, నవంబర్ 14 : బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మె ల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోరుతూ మండల కేం ద్రమైన జఫర్‌గఢ్, వడ్డెగూడెం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది. ఈ ప్రచార కార్యక్రమానికి కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య, కుటుంబ సభ్యులు హాజరు కాగా, బీఆర్ఎస్ మండ ల ప్రజా ప్రతినిదులు, జిల్లా, మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, ఉచిత నాణ్యమైన కరెంట్, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, బీసీలకు రూ. లక్ష ఆర్థిక సాయం, తదితర పథకాలపై అవగాహన కలిగించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇంటింటా ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు కడియం శ్రీహరి కారు గుర్తుకే ఓటు వేస్తామని, సీఎం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నట్లు హామీలు ఇచ్చారు. బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం విజయవంతంగా సాగడంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరిగిందని ఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, వైస్ ఎంపీపీ కొడారి కనుకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జఫర్‌గఢ్ ఎంపీటీసీ-1 జ్యోతి రజిత, ఎంపీటీసీ-2 ఇల్లందుల స్రవంతి, తమ్మడపల్లి(ఐ) సర్పంచ్ గాదెపాక అనిత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, రాజేశ్‌నాయక్, ఇల్లందుల శ్రీనివాస్, గాదెపాక సుధాకర్‌బాబు, మోహన్‌రావు, మండల నాయకులు యాకయ్య, మొగిలి, ఎండీ నజీర్, సారంగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడయం వెంటే ఆర్యవైశ్య సంఘం..**

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి వెంటే ఆర్యవైశ్య సంఘం ఉండి మెజార్టీతో గెలిపించుకుంటామని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, ఆర్య వైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కూరెళ్లి ఉ పేందర్ అన్నారు. మండలంలోని నిడిగొండ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం నా యకులు, సభ్యులు కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు. కడియం శ్రీహరిని మెజార్టీతో గెలిపించుకునేందుకు మండలంలోని ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌కు అండగా ఉండేందుకు కమిటీ సభ్యులు తీర్మానించుకొని కడియంను కలిసినట్లు వారు తెలిపారు. మండలాధ్యక్షుడు వీరవజ్రయ్య, సోమేశ్వర్, వీరన్న, బచ్చు చిరంజీవులు, బచ్చు శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, నాగరాజు, రాజమౌళి, శేషాద్రి, బాలకృష్ణ, కృష్ణమూర్తి, వెంకట రమణ, నర్సింహులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కడియంకు రజకసంఘం సంఘీభావం

లింగాలఘనపురం, నవంబర్ 14: మేమంతా మీ వెంటే ఉంటా మంటూ మండల రజక సంఘం నాయకులు స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి మద్దతు తెలిపారు. రఘు నాథపెల్లి మండల నిడిగొండలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి మండలంలోని రజకులంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ ఏ రాజకీయ పార్టీలూ తమను పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ వచ్చాకే కుల వృత్తులకు గుర్తింపు వచ్చిందన్నారు. అన్ని విధాలా ఆదుకుంటున్న సీఎంకేసీఆర్‌కు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి పార్టీల కతీతంగా మండలంలోని రజకులమంతా ఏకతాటిపై నిలిచి ఓట్లు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మె ల్సీ కడియం శ్రీహరి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్ బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, గవ్వల మల్లేశం, రజకసంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి ఏదునూరి వీరన్న, జిల్లా నాయకులు మంతెన ప్రభాకర్, మంతెన కిష్టయ్య, చెన్నూరి రాములు, మండల నాయకులు ఏదునూరి అయోధ్య, ఏదునూరి యాదగిరి, సోమనర్సయ్య, సత్యనారాయణ, శ్రీశైలం, దేవరకొండ శంకరయ్య పాల్గొన్నారు.



శ్రీహరికి సంఘీభావం తెలుపుతున్న మండల రజకసంఘం నాయకులు